## ప్రతి ఒక్కరూ మన ధర్మం గురించి తెలుసుకోవాలి

అల్వాల్, ఆగస్టు 30 (ప్రజాదర్బార్) : ప్రతి ఒక్క హిందువు చదువు, వృత్తి తో పాటు మన ధర్మం గురించి తెలుసుకొని, ప్రచారం చేయాలని, మన దేశాన్ని రక్షించాలని సామాజిక సేవకుడు యోగా గురువు భోగా విష్ణు మూర్తి తెలిపారు. శనివారం అల్వాల్ పట్టణంలోని అల్వాల్ హిల్స్ లో గల శ్రీ గోదాదేవి సమేత వెంకటేశ్వరఆలయం, సిటిజన్ కాలనీలోని స్వయంభు ఆంజనేయస్వామి ఆలయం, ఓల్డ్ అల్వాల్లోని శ్రీ ప్రసన్న అంజనేయ ఆలయం, మచ్చ బొల్లారంలోని సంజీవిని హనుమాన్ ఆలయంలో సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక భక్తులు పాల్గొన్నారు.


# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం

ఆదివారం,ఆగస్టు, 31,2025 | పేజీలు : 8


# పంటలు నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం చెల్లిస్తాం:

## బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్







ముధోల్ నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 30(ప్రజా దర్బార్): ఇటీవల భారీ వర్షాలతో నిర్మల్ జిల్లాలో పంటలు నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం చెల్లించి వారిని అన్ని రకాలుగా ఆదుకుంటామని, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయి న పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపా దనలు పంపాలన్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు. అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదా వరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమ త్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేప డతామని తెలిపారు. ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. వరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరు గైన పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. ఈ సందర్భన లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారిరమణ, తహసిల్దార్ పవన్‌చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, పాల్గొన్నారు.

# జెఎన్టీయూహెచ్ లో విశ్వవిద్యాలయ పలు యూనిట్ల డైరెక్టర్లతో సమీక్షా సమావేశం

కూకట్పల్లి, ప్రజాదర్బార్ ప్రతినిధి : వైస్-ఛాన్సలర్, జెఎన్టీయూహెచ్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి వివిధ విశ్వవిద్యాలయ యూనిట్ల డైరెక్టర్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వీరు వ్యవస్థాపకత, ఆవిష్కరణ, పరిశ్రమ సంస్థ లింకేజీలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను ప్రోత్సహించే బాధ్యతను కలిగి ఉన్నారు. జెఎన్టీయూహెచ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. వెంకటేశ్వరరావు సమీక్షా సమావేశానికి అధ్యక్షత వహించి సమీక్షా సమావేశం యొక్క ఎజెండా గురించి వైస్-ఛాన్సలర్‌కు వివరించారు. జెఎన్టీయూహెచ్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (జె-టిబిఐ), డైరెక్టరేట్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ %డ% స్టార్ట్-అప్స్ (డిఈఐఎస్), యూనివర్సిటీ ఇండస్ట్రీ ఇంటరాక్షన్ సెంటర్ (యుఐఐసి), మరియు ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ డెవలప్‌మెంట్ సెల్ (ఈడీసీ) వంటి వివిధ డైరెక్టరేట్‌ల సినర్జీలను ఒకచోట చేర్చి, వాటి సంబంధిత యూనిట్ లక్ష్యాలను సమర్థవంతంగా అందించడం సమీక్షా




సమావేశం యొక్క లక్ష్యం. అలాగే, విశ్వవిద్యాలయ కళాశాలలు, అనుబంధ కళాశాలల విద్యార్థులలో వ్యవస్థాపకతను ప్రారంభించడానికి, చురుకుగా ప్రోత్సహించడానికి పేర్కొన్న విశ్వవిద్యాలయ యూనిట్ల సమిష్టి పనితీరును మెరుగుపరచడం దీని లక్ష్యం. సంబంధిత డైరెక్టరేట్లు వారి కార్యకలాపాలు, వారి విజయగాథలు, రాబోయే సవాళ్లను వివరిస్తూ ప్రజెంటేషన్లు (పిపిటీలు) ప్రదర్శించబడ్డాయి. ఈ సమీక్షా సమావేశంలో జె-టిబిఐ డైరెక్టర్ డాక్టర్ ఎం. ఆశా రాణి, డిఈఐఎస్ డైరెక్టర్ డాక్టర్ ఆర్. శ్రీదేవి, యుఐఐసీ డైరెక్టర్ డాక్టర్ కె. అనిత షీలా, ఈడిసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. నాగ సుజాత పాల్గొన్నారు. వారి డైరెక్టరేట్ ఇనిషియేటివ్‌ల రికార్డు విజయ రేట్ల గురించి కూడా వైస్-ఛాన్సలర్ ఆరా తీశారు.

## రోడ్డు బాగుచేయాలంటూ నాట్లు వేసి బిజెపి నాయకుల నిరసన

వట్పల్లి, ఆగస్టు 30(ప్రజాదర్బార్) అల్లాదుర్గం నుండి మెటల్ కుంట వరకు గల రోడ్డు గత పన్నెండు సంవత్సరాలుగా గుంతలమయం కావడంతో ఆ రోడ్డుపై ప్రయానించే ప్రయాణికులు నరక యాతన అనుభవిస్తున్నారని వట్పల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు కర్చల్ల ఈ సందర్భంగా అశోక్ కుమార్ మాట్లాడుతూ గతంలో బీఆర్ఎస్ తరుపున రెండు సార్లు గెలిచిన ఎమ్మెల్యేలు కాని ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ కి చెందిన మంత్రి దామోదర్ రాజనర్సింహ కాని ఏనాడూ నియోజకవర్గ అభివృద్ధి చేయాలని చూడట్లేదని కేవలం ఓట్ల కోసమే మండల ప్రజలను వాడుకుంటున్నారని తెలిపారు. ఇప్పటికైనా రొడ్డు బాగు చేయాలని లేని యేడల బిజెపి వట్టిపల్లి మండల అధ్యక్షులు అశోక్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ సురేష్ గౌడ్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పట్లోళ్ల అరవింద్ పటేల్ , మండల ఉపాధ్యక్షులు వెంకట్రావు ,జనరల్ సెక్రెటరీ మోర్చా సంగమేశ్వర్, మండల ఉపాధ్యక్షులు యాద గౌడ్, మండల నాయకులు ఇట్కెపల్లి చందు ,బీద కన్నా రాజు.

# జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు బహుమతులు

ముత్తారం,ఆగస్టు30(ప్రజాదర్బార్) ముత్తారం మండల స్థాయిలో జరిగిన గణితం , సైన్స్ టాలెంట్ టెస్టుల్లో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు మండలంలోని అన్ని జిల్లా పరిషత్ , కేజీబీవీ మోడల్ స్కూల్ నుండి యూపీ లెవెల్ మరియు సెకండరీ లెవెల్ విద్యార్థులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముత్తారం లో నిర్వహించిన గణిత మరియు సైన్స్ టాలెంట్ పరీక్షలో పోటీలు నిర్వహించారు సెకండరీ లెవెల్లో పోతారం పాఠశాల విద్యార్థులు అభిలాష్ అజయ్ లక్కారం విద్యార్థి సాయి తేజ అడవి శ్రీరాంపూర్ పాఠశా విద్యార్థి కోమలత మో డల్ స్కూల్ విద్యార్థి వర్షిత్ యూపీ లెవెల్ నుండి పోతారం విద్యార్థులు అక్షిత్ ప్రావస్తి ఖమ్మం పల్లి విద్యార్థి మహంత్ అడవి శ్రీరాంపూర్ విద్యార్థి రాణా



ప్రతాప్ మోడల్ స్కూల్ విద్యార్థి విజ్ఞాసాయి జిల్లాలో జరిగే కాంపిటీషన్ కు ఎంపికయ్యారు జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులను మండల విద్యాధికారి హరి ప్రసాద్ ఎంపీడీవో సురేష్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మ బహుమతులను అందించి ప్రత్యేకంగా అభినందించారు.

# ఘ్నేశ్వరుని దర్శించుకున్న ఎమ్మార్వో,ఆర్ఐ



మరిపెడ ప్రజా దర్బార్ ఆగస్టు 30 :- మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కొలువుదీరిన విగ్నేశ్వరుని మరిపెడ ఎమ్మార్వో కృష్ణవేణి,ఆర్ఐ శరత్ చంద్ర గౌడ్ గణేష్ ని దర్శించుకున్నారు. ఉత్సవ కమిటీ వారు శాలువాతో సత్కరించి ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో ఉన్నత శిఖరమైన పదవులను పొంది. ఆయురోగ్యాలతో నిండు నూరేళ్లు సుఖంగా జీవించే విధంగా విగ్నేశ్వరుని కరుణ కటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కోరుకున్నారు. గణేశుని నవరాత్రుల్లో భాగంగా ప్రతి రోజు సాయంత్రం ఎనిమిది గంటలకు ఒక్కొక్క కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# వినాయక నిమజ్జన కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య ప్రజలు జరుపుకోవాలి.:పోలీస్ కమిషనర్ డాక్టర్ బి:అనురాధ

సిద్దిపేట్ ప్రతినిధి ఆగస్టు 30 (ప్రజాదర్బార్) : వినాయక నిమజ్జనం కార్యక్రమం ఆనందోత్సవాల మధ్య ప్రజలు జరుపుకోవాలని సిద్దిపేట జిల్లా పోలీస్ కమిషనర్ డాక్టర్ పిలుపునిచ్చారు. శనివారం ఆమె మాట్లాడుతూ వినాయక నిమజ్జన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రతి వినాయక మండపాన్ని జియో టాకింగ్ చేయడం జరిగిందని తెలిపారు. గణేష్ నిమజ్జనం జరిగే రూట్ మ్యాప్ లో సీసీ కెమెరాల నిఘాలో ఉంచడం జరిగిందని ప్రజలందరూ కలిసి మెలిసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రానున్న పండుగలను ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలందరూ, వినాయక మండపాల ఆర్గనైజర్లు ఉత్సవ కమిటీ మెంబర్లు, సంబంధిత కార్యవర్గ సభ్యులు, స్థానిక పోలీసుల సలహాలు సూచనలు పాటించాలన్నారు. ప్రతి వినాయక మండపం వద్ద పాయింట్ బుక్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, 24%శ%7 పోలీసు నిఘా ఉంటుందని స్థానిక పోలీసులు ప్రతిరోజు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా 24 గంటలు కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా సిసిటీవీ కెమెరాలను పర్యవేక్షిస్తూ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఎలాంటి అసత్య ప్రచారాలు జరగకుండా మీడియా బృందం పర్యవేక్షిస్తుందని, ప్రజలను రెచ్చగొట్టేటువంటి అసత్యాలను ప్రచారం చేసిన వారిపై వాట్సాప్ గ్రూపు యజమానులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా జిల్లాలో చెరువులు కుంటలు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నందున నిమజ్జన సమయంలో తగు జాగ్రత్త ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా సంబంధిత



వినాయక మండపాల ఆర్గనైజర్లు కార్యవర్గ సభ్యులు తగు జాగ్రత్త చర్యలు తీసుకుని నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కమిషనర్ సూచించారు.

# పోక్సో కేసులో నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్ష

గోవిందరావు పేట,ఆగస్టు 30 (ప్రజాదర్బార్): మండలం లోని చల్వాయి గ్రామానికి చెందిన గోదా తిరుపతి అనే వ్యక్తికి పోక్సో కేసులో కోర్టు 10 సంవత్సరాల జైలు శిక్ష విధించింది. 2022 లో మైనర్ బాలికను ప్రేమ పేరుతో పెళ్లి చేసుకుంటానని నమ్మబలికి, అత్యాచారానికి పాల్పడే ప్రయత్నం చేశాడు. ఈ ఘటనపై బాధితురాలు పస్రా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్సై కరుణాకర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు పూర్తి చేశారు. అనంతరం కోర్టులో చార్జ్ షీట్ దాఖలు చేశారు. ప్రధాన జిల్లా %d% సెషన్స్ జడ్జి ఎస్.వి.పి సూర్య చంద్రకళ ట్రయల్ జరిపి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ చే సత్యనారాయణ ఆధారాలను, సాక్ష్యాలను సమర్పించారు. తుది విచారణ అనంతరం నిందితుడికి 10 ఏళ్ల జైలు శిక్షతో పాటు రూ. 14,000 జరిమానా విధించారు. అలాగే బాధితురాలికి రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కేసు విచారణలో కీలక పాత్ర పోషించిన పస్రా ఎస్సై కమలాకర్, కోర్టు కానిస్టేబుల్ గిరివాసు, మౌనిక లను జిల్లా ఎస్పీ డాక్టర్ పి. శబరీష్ అభినందించారు.

# మూడిమ్యాల గ్రామస్తుల వినతి:బోగస్ ఓట్లు తొలగించాలని డిమాండ్

చేవెళ్ల, ఆగస్టు 30 (ప్రజాదర్బార్): చేవెళ్ల మండలం మూడిమ్యాల గ్రామస్తులు బోగస్ ఓట్లు తొలగించాలని ఆర్డీవో, తహసీల్దార్,ఎంపీడీవోలకు వినతి పత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా,చేవెళ్ల లో శనివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, సీనియర్ నేత గోనె కరుణాకర్ రెడ్డి,నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ వినతి పత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు మాట్లాడుతూ ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో విపరీ తమైన తప్పులు ఉన్నాయని విమర్శించారు. గ్రా మానికి సంబంధం లేని వ్యక్తుల పేర్లు చేర్చడంతో పాటు, సర్వే నెంబర్లు, ప్లాట్ నెంబర్ల ఆధారంగా ఓటు హక్కు కల్పించారని ఆరోపించారు. ఒకే ఇంటి నెంబర్ పై 15 వరకు ఓట్లు నమోదు కావడం, కొన్ని ఇండ్లలో హిందూ, ముస్లిం ల ఓట్లు కలిసిపోవడం తీవ్ర ఆక్షేపార్హ మని పేర్కొన్నారు. వెంటనే విచారణ జరిపి బోగస్ ఓట్లను తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అభ్యంతరాలను ఫామ్-7 ద్వారా దరఖాస్తు చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు శేరి రాజు, నేతలు దర్శన్, ఆరిఫ్, ఊరడి రాములు, వెంకటేష్, గౌడిచర్ల రమేష్, గోనె మాధ వరెడ్డి, రాఘవేందర్ రెడ్డి, సాయి కుమార్ రెడ్డి, అనీఫ్ మియా, మహమ్మద్, జూకంటి కృష్ణ, సూర్యాపేట మహేందర్, బ్యాగరి శివకుమార్, ఊరడి రజనీకాంత్, నంకెపల్లి మహేందర్, కమ్మరి మహేం దర్,చాకలి రాము, బాలరాజు, జంగయ్య పాల్గొన్నారు.




# వ్యక్తిగత శుభ్రత పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం.

భద్రాద్రి కొత్తగూడెం ఆగస్టు 30 (ప్రజాదర్బార్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచల మారుతీ నగర్ ఆయుష్మాన్ భరత్ ఆరోగ్య మందిర్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ మానస ఆధ్వర్యంలో స్థానిక వికాస్ డఫ్ అండ్ డం పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులకు ఆరోగ్య విద్య, వ్యక్తిగత పరిశుభ్రత గురించి వివరించారు. చేతులను ఎలా శుభ్రం చేసుకోవాలో వివరించారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి హెచ్ మానస మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా వ్యాధులు గురించి జాగ్రత్త వహించాలని, వాటి లక్షణాలు ఎలా ఉంటాయో వారికి అర్థం అయ్యేలా వివరించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులకు, అధ్యాపకులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు నిర్వహించారు.

# అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర కిట్ల పంపిణీ



నిజామాబాద్ ఆగస్టు 30: ప్రజా దర్బార్ ప్రతినిధి: జిల్లాలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ముఖ్యంగా సిరికొండ, ధర్పల్లి, ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు, వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది. అయితే, నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు. వర్షాలు, వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈరోజు 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి , మండలాల అధ్యక్షులు, పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు. ఇలాంటి కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురికి ప్రజలు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం

## మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కార్యకర్తలకు దిశానిర్దేశం



మునిపల్లి, ఆగస్టు 30, ( ప్రజాదర్బార్ ) వచ్చే గ్రామపంచాయతీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి భారీ మెజార్టీ లక్ష్యంగా ముందుకెళ్లాలని మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ నాయకులకు కార్యకర్త లకు పిలుపునిచ్చారు. శనివారం నాడు పోల్కంపల్లి గ్రామ శివారులోని సాయి గార్డెన్ లో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ నెరవేరని హామీలు ఇచ్చి అమలు చేయకపోవడంతో ప్రజలు ప్రభుత్వంపై తీవ్రమైన వ్యతిరేకంతో ఉన్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు కంటికి రెప్పలా కాపాడుకున్నారని కరెంటు సరిగా లేక యూరియా దొరకక రైతులు అవస్థలు పడుతున్నారని కరోనా సమయంలో గ్రామాల్లో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికే దక్కిందని కార్యకర్తలతో గుర్తు చేశారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేస్తే బిఆర్ఎస్ అభ్యర్థుల ఘన విజయం సాధిస్తారని నమ్మకాన్ని వ్యక్తం చేశారు పార్టీ పరంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు ప్రజలు అభివృద్ధి స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఐక్యత అవసరమని పేర్కొన్నారు ప్రజలలో ఇప్పటికీ బి.ఆర్.ఎస్ పై ప్రగాఢమైన నమ్మకం ఉందని జనంతో ఇప్పటి నుంచే మమేకమైతే పార్టీకి విజయం వరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శశి కుమార్, మాజీ ఎంపీపీ చంద్రయ్య మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

మొగుడంపల్లి,ఆగస్టు 30(ప్రజాదర్బార్)మొగుడంపల్లి ఎంపీడీవో మహేష్ ఆధ్వర్యంలో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఓటరు జాబితా సవరణపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు,పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని సూచించారు.కొత్తగా అర్హులైన ఓటర్లను నమోదు చేయడం,తప్పులు సవరించడం,మరణించినవారి పేర్లను తొలగించడం వంటి అంశాలపై ప్రతినిధులతో చర్చించారు.అన్ని పార్టీల ప్రతినిధులు కూడా తమ గ్రామాల్లో అవగాహన కల్పించి, ప్రజలను ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకునేలా చేయాలని కోరారు.

# తప్పులతడకగా ఓటరు లిస్టు



మునగాల ఆగస్టు 30(ప్రజా దర్బార్):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు సిద్ధమవుతున్న తరుణంలో మునగాల మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఓటర్ జాబితాలు తప్పులు తడకగా ఉండటం ఎన్నికల అధికారుల నిర్లక్ష్యం అని రాజకీయ పార్టీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాల క్రితం ఎన్నికలు నిర్వహించాలని ఉద్దేశంతో ఓటర్ జాబితాలను సిద్ధం చేయాలని ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేశారు. అప్పుడు రాజకీయ పార్టీలను పిలిచి అభ్యంతరాలను వ్యక్తం చేయాలని ఎన్నికల పర్యవేక్షకులు తెలిపారు.

అయితే రాజకీయ పరిణామాలు దృష్ట్యా ఎలక్షన్ నిర్వహించలేదు. హైకోర్టు జోక్యం చేసుకొని ఎన్నికలను ఒక నెల లోపల నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరింది. రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్లు అడ్డం పెట్టుకొని సెప్టెంబర్ 30 వరకు టైమ్ కోరింది. దానిలో భాగంగా ఎన్నికల కమిషన్ ఏర్పాటు చేసిన మండల స్థాయి రాజకీయు పార్టీల సమావేశం పరిచి అభ్యంతరాలు వ్యక్తం చేయాలని చెప్పగా రాజకీయ పార్టీలు ఓటర్ జాబితాలో అభ్యంతరాలు ఉన్నాయని తెలిపి వాటిని సరిచేయాలని తెలిపారు. ఇప్పటివరకు వాటిని సరిచేయకుండా మరల అదే ఓటర్ జాబితాను రాజకీయ పార్టీల ముందు పెట్టింది. సీపీఎం పార్టీ తరపున బుర్రి శ్రీరాములు బీఆర్ఎస్ పార్టీ తరపున సుంకర అజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ తరపున ఉప్పుల యుగంధర్ రెడ్డి లు కలిసి పాత వాటర్ జాబితా అని మరల రిపీట్ అయిందని వారి అభ్యంతరాలను తెలిపారు.

ఏ గ్రామంలో చూసినా తప్పుల తడకగా ఉన్న ఓటరు లిస్టు పదేళ్ల క్రితం చనిపోయిన వారు, 10 సంవత్సరాల క్రితం పెండ్లి అత్తగారింటికి వెళ్లిన వారి పేర్లు కూడా నేటికీ ఓటరు లిస్టులో ఉండడం ఏదో నామమాత్రంగా సమావేశాలు నిర్వహించినట్లుగా ఉన్నదని అన్నారు. ఇప్పటికైనా ఎలక్షన్ కమీషన్ ప్రత్యేక చొరవ చూపి తప్పుల తడకగా ఉన్న ఓటర్ లిస్ట్ ని సరిచేయాలని వివిధ రాజకీయ పార్టీలు తరపున ఎన్నికల పర్యవేక్షణ అధికారికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో సీఈవో ప్రత్యేక అధికారి శిరీష, మునగాల తాసిల్దార్ సరిత, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఎంపీవో నరేష్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరావు, బిజెపి మాజీ మండల అధ్యక్షుడు భద్రంరాజు కృష్ణ ప్రసాద్, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు ఉదుం కృష్ణ, ఎల్పి రామయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధం సైదులు, దేవినేని కొరివి వీరభద్రరావు, గడ్డం వినోద్, శేషు వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో బిఆర్ఎస్ కు బిగ్ షాక్..

## కాంగ్రెస్ లో చేరిన బి ఆర్ ఎస్ నాయకులు..


ఆదిలాబాద్ ప్రతినిధి ఆగస్టు 30,ప్రజాదర్బార్ : ఆదిలాబాద్ జిల్లాలో బి ఆర్ ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది.జిల్లాలోని బోథ్ నియోజకవర్గ ఇన్చార్జి ఆడే గజేందర్ ఆధ్వర్యంలో గుడిహత్నూర్ మండలంలోని కొలంగూడ, మారుతిగూడ,మాచాపూర్ గ్రామాలలోని బి ఆర్ ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి ఆడే గజేందర్ కాంగ్రెస్ కండువా వేసి ఆహ్వానం పలికారు.అంతకు ముందు గ్రామస్తులు డోలు చప్పుడు, వాయిద్యాలతో,నృత్యాలతో ఘనంగా ఆదివాసీ, గిరిజన సంప్రదాయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ కు సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మచ్చాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని , కొలంగూడ, మారుతిగూడ గ్రామస్తులు బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆడే గజేందర్ మాట్లాడుతూ ఆదివాసులను అక్కున చేర్చుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, ఆదివాసులంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక గౌరవం అని, తెలంగాణలోని ప్రతి గూడెంలో, తండాల్లో అభివృద్దే లక్ష్యంగా ప్రజా పాలన మన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. మీకు ఏ అవసరం ఉన్న ఎల్లపుడు నేను అందుబాటులో ఉంటానని, ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకొస్తే దాని పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏ ఎం సి చైర్మన్ ఆడే శీల, గుడిహత్నూర్ మాజీ ఎంపీటీసీ అంకత్ రవి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణుకాంత్,సీనియరు నాయకులు రాథోడ్ రమేష్, బాలాజీ పటేల్, శాసనే మాధవ్, మహేందర్, నరేష్, శివాజీ, గణేష్, శ్రీకర్ గౌడ్, శంకర్, రాజు, సమీర్, రామదాసు ముండే , తదితరులు పాల్గొనారు.



# భక్తిశ్రద్ధలతో పూజలందుకుంటున్న వినాయకుడు
# లంబోదరుడి అలంకరణలో మరకత శ్రీ లక్ష్మీ గణపతి







మచ్చ బొల్లారం హనుమాన్ టేక్డిలో వెలిసిన బొజ్జ గణపతయ్యకు ప్రత్యేక పూజ నిర్వహించిన నిర్వాహకులు



అల్వాల్, ఆగస్టు 30 (ప్రజాదర్బార్) : లంబోదరుడు అలంకారణలో మరకత శ్రీలక్ష్మి గణపతి స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. శనివారం అల్వాల్ పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా వివిధ కాలనీలలో కొలువు దగ్గర గణనాయకుని మండపాలను దర్శించి ప్రత్యేక పూజలను ప్రముఖులు నిర్వహించారు. ఇందులో భాగంగా సంపత్ చిత్తారి కాలనీ, రిట్రీట్ కాలనీ, బోలారం తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణపతి హెూమం, అన్నదానం కార్యక్రమాలలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, డోలిరమేష్, యాదగిరి, లింగారెడ్డి, పోచయ్య, అంజయ్య, మహేష్, శోభన్, జావేద్ తదితరులతో కలి హాజరయ్యారు.


టెంపుల్ అల్వాల్ శ్రీనివాస నగర్లో మధు, వరుణ్ వారి బొజ్జి గణపతయ్యను దర్శించిన మైనంపల్లి హనుమంతరావు


అల్వాల్, రిట్రేట్ కాలనీలోని గణపతి మండపంలో పూజలో పాల్గొన్న కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కాలనీ కమిటీ సభ్యులు

## విధుల్లో నిర్లక్ష్యంకు వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై సస్పెన్షన్

అల్వాల్, ఆగస్టు 30 (ప్రజాదరబర్) : విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతాపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ వేటు వేశారు. ఈ నెల 26న అల్వాల్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ మను చౌదరి ఆకస్మిక తనిఖీ చేశారు. ల్యాబరేటరీ, మందుల నిల్వలను, ఆసుపత్రికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసినప్పుడు డాక్టర్ శ్వేత విధుల్లో లేకపోవడంపై కలెక్టర్ శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. సెలవు లేకుండా విధులకు గైర్హాజరు కావడంతో జిల్లా కలెక్టర్ మనుచౌదరి ఆదేశాల మేరకు డీఎంహెచ్ఓ ఉమా గౌరీ అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్వేతను సస్పెండ్ చేశారు.




## ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్లో భక్తులకు అన్నప్రసాద వితరణ
## - ముఖ్య అతిథులుగా పాల్గొన్న తీన్మార్ మల్లన్న, తోటకూర అజయ్

మేడిపల్లి,ఆగస్టు30(ప్రజాదర్బార్) : పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని ఉప్పల్ డిపో వద్ద గల ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సుమారు 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న,బోడుప్పల్ నగర మాజీ మేయర్ అజయ్ యాదవ్,సీ.ఐ మక్బూల్ జానీ,బండి యాదగిరి గౌడ్, బండి శ్రీరాములు, దర్గా దయాకర్ రెడ్డి, బొడిగె స్వాతి కృష్ణ గౌడ్, కోత సాయి తేజ్ గౌడ్, పైళ్ళ సుధీప్ రెడ్డి లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏబీ న్యూ లైఫ్ హాస్పిటల్ మ్యానేజింగ్ డైరెక్టర్ డా. కె. అనిల్



కుమార్, చైర్మన్ డా. బాలకృష్ణ మాట్లాడుతూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని, సమాజ సేవలో భాగంగా ఏబి న్యూ లైఫ్ హాస్పిటల్ వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజన్ కుమార్, శరత్ గౌడ్, దినేష్, మాచగిరి గౌడ్, శేషు, శ్రీనివాస్, శ్రీధర్, ప్రవీణ్, శ్రీహరి, భరత్, హేష్, శ్రీకాంత్ రెడ్డి, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల అండ కాంగ్రెస్ జెండా

చిగురుమామిడి, ఆగష్టు 30 (ప్రజాదర్బార్):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం నవాబుపేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పనుల జాతరలో హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్, వ
ండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంది తిరుపతిరెడ్డి ముఖ్య అతిథిగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, అంగన్వాడీ, స్కూల్ కిచెన్ షెడ్లు అదనపు భవనాలు, సీసీ రోడ్లు, గ్రామ మంచినీటి, పేద ప్రజలకు ఆరోగ్య పరమైన సహాయాలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు, ఎల్ఓసిలు, పలు అభివృద్ధి పనులు, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి సమీక్ష సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ నరేందర్ సింగ్, పచ్చిమట్ల జగన్, అందే సురేష్, ప్రధాన కార్యదర్శి పూల లచ్చిరెడ్డి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోయిని వేణుగోపాల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పర్శరాములు,
మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు ఎండీ షాబోద్దీన్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు కాంతాల మహిపాల్ రెడ్డి, యువజన కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ఠాకూర్ రాణా ప్రతాప్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుతుబుద్దీన్, సింగిల్ విండో డైరెక్టర్ కూతురు రవీందర్ రెడ్డి, గ్రామ శాఖ కాశవేణి శివ కుమార్, వంగ కనకయ్య, వంటకాల సంపత్ రెడ్డి, పీచు మల్లారెడ్డి, గాదాపాక సునీల్, సందబోయిన సంపత్, ఎలగందుల లక్ష్మణ్, సంపత్ యాదవ్, తాజా మాజీ ప్రతినిధులు శ్రీ మూర్తి రమేష్, సుద్దాల ప్రవీణ్, గ్రామ ఉపాధ్యక్షుడు కొక్కిస శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు పోలు శ్రీనివాస్, ఖాత తిరుపతి, సాంబారి బాబు, జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, ఠాగూర్ దిలీప్ సింగ్, గుళ్ళ రాజు, యాదగిరి, మండల యువజన నాయకులు వరుకోలు సంతోష్, గొట్టే రఘుబాబు, జిల్లెల్ల రమేష్, బోయిని ప్రశాంత్, మేకల రాజేందర్, కాశపక సంపత్, బోయిని చింటు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థుల చదువుతో ఆటలాడకండి..!

కొందుర్గు, ఆగస్టు 30 (ప్రజాదర్బార్ ):–కొందుర్గు మండల కేంద్రంలో ఉన్న గురుకుల బాలుర పాఠశాలను తరలించేందుకు జరుగుతున్న రహస్య ప్రయత్నాలపై ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు గళమెత్తాయి. పేద కుటుంబాలకు విద్యను అందించే ప్రధాన వేదికగా నిలిచిన ఈ పాఠశాలను తరలించాలన్న యత్నం ప్రాంత ప్రజల్లో ఆగ్రహావేశాలు రగుల్చుతోంది. మండల కేంద్రంలో స్థానికులు, విద్యార్థులు, సంఘాల నాయకులు భారీ సంఖ్యలో చేరి నిరసన తెలిపారు. రోడ్డుపైకి దిగిన విద్యార్థులు "పాఠశాలను తరలించొద్దు", "పేదల చదువుతో ఆటలాడకండి", "గురుకులే మాకు భవిష్యత్" అంటూ నినాదాలు చేశారు. దీంతో కొంతసేపు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పోలీసులు అక్కడికి చేరుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చారు. ఇప్పటికే ఈ ప్రాంతం విద్యలో వెనుకబడి ఉంది. ఉన్న పాఠశాలను కూడా తరలిస్తే పేద విద్యార్థులు చదువు మానేయాల్సిన పరిస్థితి వస్తుంది. దూరప్రాంతాలకు వెళ్లడానికి వీలులేని పరిస్థితుల్లో ఉన్నారు. ఇది పేదల భవిష్యత్తును కబళించే చర్య అంటూ ప్రజాసంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానికులు మాట్లాడుతూ... కొన్ని చిన్న చిన్న సాకులు చూపించి స్వార్థపరులు పాఠశాలను ఇక్కడి నుండి తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఉన్న సౌకర్యాలను మెరుగుపర్చాలి కానీ తరలించడం ఏ మాత్రం సరైంది కాదు. పేద విద్యార్థుల చదువు ఆగిపోతే దానికి కారణమైన వారిని ప్రజలు క్షమించరు అని హెచ్చరించారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాశ్ నాయక్ మాట్లాడుతూ... గురుకుల బాలుర పాఠశాలను ఇక్కడి నుండి తరలిస్తే తీవ్ర పరిణామాలు తప్పవు. ప్రభుత్వ లక్ష్యం విద్యను అందరికీ చేరవేయడం. కానీ కొందరు అధికారులు, ప్రభావశీలులు వెనకడుగు వేస్తూ పేద పిల్లలకు ఇబ్బందులు తెస్తున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న విద్యా అవకాశాలను మరింత బలోపేతం చేయాలి కానీ, వాటిని దెబ్బతీయడం అన్యాయం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థి నాయకులు మా భవిష్యత్తు మా



చేతుల్లోనే ఉంది. ఎవరూ చదువుతో ఆటలాడనివ్వం. తరలింపు యత్నాలు ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు తప్పవు అంటూ ఘోషించారు. ఈ నిరసన కార్యక్రమంలో దర్శన్, నిరటి రాజు, శివ మణికంఠ, సంతోష్, ఫయాజ్, సంతోష్ నాయక్, రమేష్ శంకర్, గణేష్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు. ప్రజాసంఘాల ఐక్యత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టనున్నట్లు నాయకులు ప్రకటించారు. పాఠశాలను తరలించే కుట్రను తక్షణమే విరమించాలి. లేకపోతే ప్రజలు తీవ్ర పోరాటానికి దిగుతారు. దానికి పాల్పడిన అధికారులే బాధ్యత వహించాలి అని హెచ్చరించారు.

## జేఎన్టీయూహెచ్ (ఎంఓయూ) 'నెక్ట్స్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్' తో విద్యార్థులలో ఆవిష్కరణ స్ఫూర్తి, కీర్తిని పెంచుతుంది

### - సైబర్ వాల్ నెట్ సిఈఓ ప్రసాద్ పాలేపు

కూకట్పల్లి ప్రజా దర్బార్ ప్రతినిధి : ప్రఖ్యాత సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ – ట్రైనింగ్ కంపెనీ, సైబర్ వాల్ నెట్, వారి కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ చొరవలో భాగంగా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సుల్తాన్పూర్, జేఎన్టీయూహెచ్ తో లాభాపేక్షలేని సహకారంతో 'నెక్ట్స్ జనరేషన్ సైబర్ సెక్యూరిటీ ఇన్నోవేషన్ హబ్' స్థాపన కోసం ఒక అవగాహన ఒప్పందం (ఎంఓయు) ద్వారా కలిసి వచ్చింది. ఈ హబ్ ప్రస్తుతం 12 కొత్త కంప్యూటర్లతో అమర్చబడి ఉంది. క్యాంపస్ విద్యార్థుల ప్రయోజనం కోసం యుసిఈఎస్ క్యాంపస్‌లో ఎనిమిది లక్షల రూపాయల కంటే ఎక్కువ విలువైన 100 లైసెన్స్‌లను నిర్వహిస్తోంది. సైబర్ సెక్యూరిటీ డొమైన్‌లో విద్య, ఆవిష్కరణలను ప్రోత్సహించడం ఈ అవగాహన ఒప్పందం యొక్క లక్ష్యాలు. వర్క్‌షాప్‌లు, ఇంటర్న్‌షిప్‌లు, సర్టిఫికేషన్ కోర్సుల నిర్వహణ ద్వారా ఇది సులభతరం చేయబడుతుంది. జేఎన్టీయూహెచ్




వైస్–ఛాన్సలర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రెక్టర్ డాక్టర్ టి. కిషన్ కుమార్ రెడ్డి, రిజిస్ట్రార్ డాక్టర్ కె. విజయ కుమార్ రెడ్డి, అకడమిక్ – ప్లానింగ్ డైరెక్టర్ డాక్టర్ కె. వెంకటేశ్వర రావు, జేఎన్టీయూహెచ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. నరసింహ సమక్షంలో సైబర్ వాల్ నెట్ సిఈఓ ప్రసాద్ పాలేపు ఈ అవగాహన ఒప్పందాన్ని అమలు చేశారు. జేఎన్టీయూహెచ్ యూసీఈఎస్ విద్యార్థులకు కొత్త 24x7 సౌకర్యాన్ని ప్రారంభించినట్లు వైస్–ఛాన్సలర్ ప్రసాద్ పాలేపు అధికారికంగా ప్రకటించారు. సైబర్ భద్రతలో ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి, తదుపరి తరం సైబర్ భద్రతా నిపుణులను పెంపొందించడానికి లాభాపేక్షలేని సిఎస్ఆర్ చొరవను వైస్–ఛాన్సలర్ ప్రసాద్ పాలేపు అభినందించారు. ఈ అద్భుతమైన చొరవకు డాక్టర్ జి. నరసింహను కూడా ఆయన అభినందించారు. ఇతర రాజ్యాంగ కళాశాలలు పరిశ్రమతో చొరవలను రూపొందించాలని ప్రోత్సహించారు, ఇది విద్యార్థులలో ఆవిష్కరణ స్ఫూర్తిని పెంచడమే కాకుండా జేఎన్టీయూహెచ్ కి కీర్తిని తెస్తుందన్నారు.

## సెప్టెంబర్ 2న ఓటర్ తుది జాబితాలి

వేములపల్లి ఆగస్టు 30 (ప్రజా దర్బార్):గ్రామాల్లో ప్రదర్శించిన ఓటర్ జాబితా పై వివిధ పార్టీల నాయకులు తమ దృష్టికి తీసుకువచ్చిన అభ్యంతరాలను ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ అన్నారు .శనివారం వేములపల్లి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జితేందర్ రెడ్డి అధ్యక్షతన వివిధ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ముసాయిదా జాబితా అభ్యంతరాలను పరిశీలించి వాటిని సాధ్యమైనంతవరకు పరిష్కరించి సెప్టెంబర్ 2న తుది ఓటర్ జాబితాను ప్రకటిస్తామన్నారు. ఈ సందర్భంగా వివిధ రాజకీయ పార్టీలు గ్రామంలోని ఓట్లను అన్ని వార్డులకు సమానంగా వర్గీకరించాలని ,ఒక కుటుంబంలోని ఓటర్లందరూ ఒకే వార్డులో ఉండేలా చూడాలని ,ఇతర రాష్ట్రాలకు సంబంధించిన ఓటర్లను ఓటరు జాబితా నుంచి తొలగించాలంటూ పలు అభ్యంతరాలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. వీటన్నిటిని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ,చిర్ర మల్లయ్య యాదవ్ , రేముడాల పరుశురాములు, కట్ట మల్లేష్ గౌడ్, జడ రాములు యాదవ్, జిల్లా యాదగిరి,పెదమాం భరత్, వడ్డగాని సైదులు, పుట్టల వెంకటేశ్వర్లు, దైద ప్రేమ్, బొంగర్ల వినోద్, కల్లు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## గణేశ్ మండపాల నిర్వాహకులు పోలీస్ సూచనలు తప్పక పాటించాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 30 (ప్రజా దర్బార్) వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన గణేశ్ మండపాల వద్ద నిర్వాహకులు నిబంధనలు పాటించాలని, వినాయక మండపాలు వద్ద అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచించారు.జిల్లా కేంద్రం లో ఏర్పాటు చేసిన గణేశ్ మండపాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించి నిర్వాహకులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి రోజు రాత్రి నలుగురు వాలంటరీలు మండపంలోనే ఉండాలని అన్నారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపాలు పోలీసు శాఖ సూచించబడిన సూచన లు పాటించాలని అన్నారు. విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సమస్యలు ఉంటే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. అనంతరం నిమజ్జనం రోజు తీసుకోవాల్సిన నిబంధనలు పాటించాలని, ఏలాంటి గొడవలు, అవాంఛనీయ సంఘటనలు, ప్రమాదాలు జరగకుండా శాంతియుత వాతావరణంలో శోభయాత్ర సాగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. అధికారులకు బందోబస్తు, పెట్రోలింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, మండపం వద్ద ఏర్పాటు చేసిన పాయింట్ బుక్ లను చెక్ చేయాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పికెట్లను పరిశీలించి సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.



# భాషిత జూనియర్ కళాశాలలో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలు.




ప్రజాదర్బార్,కుత్బుల్లాపూర్, ఆగస్టు,30, ఐడిపిఎల్ లోని భాషిత జూనియర్ కళాశాలలో ప్రెషర్స్ డే వేడుకలు శనివారం షాపూర్ నగర్ లోని శుభం హెూటల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ అవార్డు గ్రహీత కిన్నెర మొగులయ్య. హాజరయ్యారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు ఇంటర్ లో అత్యధిక శ్రద్ధ కఠిన శ్రమతో మంచి ర్యాంకులు సాధించాలని ఐఐటి నీట్ విద్యార్థుల ను ఉద్దేశించి ప్రసంగించారు భీమ్లా నాయక్ మూవీలో నుంచి తను పాడిన పాటను పాడారు విద్యార్థులు ఆనందంతో కేరింతలు చేశారు ప్రత్యేకత అతిథులుగా పాల్గొన్న జబర్దస్త్ ఫేమ్ ఆనంద్ అప్పారావు హాస్య భరిత స్కిట్ లు డాన్స్ లు ఆటపాటలతో విద్యార్థులను అలరించారు ఈ కార్యక్రమంలో. భాషిత జూనియర్ కళాశాల ఐఐటి నీట్ క్యాంపస్ చైర్మన్. డాక్టర్ డి. సత్యనారాయణ. డైరెక్టర్. టి హేమలత. కరస్పాండెంట్. టి శైలజ. యాజమాన్యం సభ్యులు. టి శ్రీవిద్య. మరియు టి కృష్ణ. పాల్గొన్నారు. కార్యక్రమంలో. విద్యార్థిని విద్యార్థులు ఆటపాటలతో అలరించారు. కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన కళాశాల సిబ్బంది యాజమాన్యం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## వాగుకు వేసిన కంచె నిర్లక్ష్య-ప్రయాణికుడు గాయాలు

జిన్నారం,ఆగస్టు 30(ప్రజాదర్బార్) :జిన్నారం మున్సిపాలిటీ పరిధిలోని జిన్నారం – జంగంపేట మధ్య భారీవర్షాల కారణంగా రాయుని చెరువు అలుగు రావడంతో జంగంపేట రహదారి మూసివేసిన సంగతి విధితమే. వాగు ప్రవాహం తగ్గడంతో ప్రయాణాలు మొదలయ్యాయి.రహదారి పై ముళ్లకంచెలు వేసి వదిలేయడం ప్రమాదానికి దారితీసింది. రాత్రి వేళ చీకట్లో రహదారి మీద స్పష్టంగా కనిపించని ఆ కంచెల్లోకి అటుగా వెళ్తున్న ఒక గుర్తు తెలియని ప్రయాణికుడు చిక్కుకొని తీవ్ర గాయాలు పొందాడు. స్థానికులు అతనిని లేపి ఆసుపత్రికి పంపించారు. ఈ ఘటనపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల రాకపోకలు ఎక్కువగా ఉన్న రహదారులపై ఇలాంటి ప్రమాదకర కంచెలు నిర్లక్ష్యంగా వదిలేయడం ప్రాణాలకు ముప్పని వారు తెలిపారు. సంబంధిత అధికారులు ప్రజా భద్రతను పరిగణలోకి తీసుకొని ముళ్ల కంచెను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.



# పోలీసుల సేవలు మరువలేనివి.....

## .. మానవ హక్కుల సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్

కామారెడ్డి జిల్లా ప్రజాదర్బార్ ప్రతినిధి ఆగస్టు 30పోలీసుల సేవలు మరువ లేనివని మానవ హక్కుల సహాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సలీమ్ అన్నారు. శనివారం హుమాన్ రైట్ హెల్ప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏఎస్పీ చైతన్య రెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు నిరంతరం రాత్రి అనక పగలనక కష్టపడి పని చేస్తున్నారన్నారు. పోలీసుల సేవలు మరువలేనివని ప్రజల కోసం నిరంతరం అండగా ఉంటూ పని చేస్తున్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కామారెడ్డి పోలీసుల సేవలు అభినందనీయమన్నారు. పోలీస్ సేవలకు గాను పుష్పగుచ్ఛ మిచ్చి ఆమెను అభినందించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ ఈక శ్రీనివాసరావు ఏఎస్పీ చైతన్య రెడ్డిని ఆదర్శంగా తీసుకొని ప్రతి మహిళ దేశసేవకే




ముందుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో హుమన్ రైట్స్ మహిళా చైర్మన్ షబానా, ఉమెన్ రైట్స్ రాష్ట్ర సలహాదారు కేతు రమణారెడ్డి, జోనల్ అధ్యక్షుడు ప్రదీప్, జిల్లా అధ్యక్షులు మోసర్ల శ్రీకాంత్ రెడ్డి, కామారెడ్డి మహిళా కార్యదర్శి సట్ల జమున, కార్యదర్శి అనిత, పట్టణ మహిళా అధ్యక్షురాలు అల్స బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, కార్యదర్శి షేక్ జావిద్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ నిమజ్జన శోభాయాత్రలో

# పోలీసులు సమన్వయంతో పని చేయాలి

**...శోభాయాత్రల మార్గాల్లో సిసి కెమెరాల పర్యవేక్షణ ...24 గంటల పికెటింగ్ బృందాలు**
**...వరదలో చిక్కుకున్న వారికి తక్షణ సహాయం ...లైఫ్ జాకెట్లు, బోట్లు సిద్ధంగా ఉంచాలి**
**...సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీసు అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పీ**

నిర్మల్, ఆగస్టు 30(ప్రజాదర్బార్,ప్రతినిధి) నిర్మల్ జిల్లా వ్యాప్తంగా గణేష్ నిమజ్జన శోభాయాత్రలు శాంతియుతంగా, సురక్షితంగా జరగాలని,ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా జిల్లాలోని పలు ప్రాంతాలు జలమయం అయిన నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, తక్షణమే సహాయక చర్యలు చేపట్టాలని సెట్ కాన్ఫరెన్స్ ద్వారా అన్ని స్థాయి పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఆదేశాలు జారీ చేశారు. శోభాయాత్రల మార్గాల్లో ముందుగానే తనిఖీలు చేసి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని ఎస్పీ అధికారులకు ఆదేశించారు. పట్టణంలోని ప్రధాన రహదారులు,కూడళ్లు,నిమజ్జన ఘాట్ల వద్ద ప్రత్యేకంగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. శాంతిభద్రతల కోసం ప్రతి చోట పికెటింగ్, పెట్రోలింగ్ బృందాలు 24 గంటలు విధుల్లో ఉండాలని తెలిపారు.ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు ప్రత్యేక డైవర్షన్ ప్లాన్ అమలు చేయాలని, అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా ప్రత్యేక మార్గాలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల రాకపోకలకు అంతరాయం లేకుండా వాహనాలు ఎక్కడికక్కడ ఇరుక్కుపోకుండా చూసుకోవాలి అని సూచించారు.గణేష్ శోభాయాత్ర రూట్లలో డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాల ద్వారా నిమజ్జన శోభాయాత్రలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ పరిణామాలు చోటు చేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పలు గ్రామాలు, పట్టణాలు జలమయం అయి లోతట్టు ప్రాంతాలు,ఇళ్లు నీటమునిగిపోగా, వాగులు%-%వంకలు పొంగిపొర్లి రహదారులు దెబ్బతిన్నాయి.ఇంకో రెండు రోజులు కూడా వర్షాల సూచనలు ఉన్న కారణంగా ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఎవరైనా వరదలో చిక్కుకుపోయిన వారికి తక్షణ సహాయం అందించేందుకు, రెస్క్యూ బృందాలను, ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను, లైవ్ జాకెట్లు,రబ్బరు బోట్లు, అందుబాటులో ఉంచి తక్షణ సహాయానికి సన్నద్ధం చేయాలన్నారు.ముఖ్యంగా గోదావరి నది పరివాహక ప్రాంతాల్లో పోలీసు అధికారులు, సిబ్బంది 24 గంటలు అలర్ట్ గా ఉండాలని సూచించారు. ప్రజలు ఎటువంటి ప్రమాదంలో పడకుండా వరద ఎక్కువగా ఉన్న ప్రాంతాలు, చెరువులు, వాగులు,రోడ్లు దెబ్బతిన్న చోట్ల "రెడ్ ఫ్లాగ్స్" ఏర్పాటు చేసి వాటిని స్పష్టంగా "డేంజర్ జోన్"గా ప్రజలకు తెలియ జేయాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సెట్ కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జి. జానకి షర్మిల తో పాటు, అడిషనల్ ఎస్పీ ఉపేందర్ రెడ్డి, భైంసా





ఏఎస్పీ అవినాష్ కుమార్ , నిర్మల్ ఏ ఎస్పీ రాజేష్ మీన,ఇన్స్పెక్టర్లు, ఆర్.ఐ లు, అన్ని స్టేషన్ల ఎస్.హెచ్.ఓ లు పాల్గొన్నారు.

# స్వాతిని హత్య చేసిన నరరూప రాక్షసునికి వెంటనే ఉరిశిక్ష విధించాలి

వికారాబాద్ జిల్లాప్రతినిధి, ఆగస్టు30(ప్రజాదర్బార్)నిందితుడు మహేందర్ రెడ్డిని ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా కేసును విచారణ జరిపించి అతడికి ఉరి శిక్ష విధించాలని బీసీ సంఘం రాష్ట్ర ఐక్యవేదిక అధ్యక్షుడు భేరి రామచందర్ యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం వికారాబాద్ జిల్లా వికారాబాద్ మండల పరిధిలోని కామారెడ్డి గూడాలో ఇటీవల స్వాతి యాదవ్ ను అదే గ్రామానికి చెందిన మహేందర్ రెడ్డి అనే నరరూప రాక్షసుడు ప్రేమ పేరుతో ఆమెకు మాయమాటలు చెప్పి లొంగపరచుకొని రెండు సంవత్సరాల క్రితం ప్రేమ వివాహం చేసుకొని ఈనెల 23వ తేదీన తల,కాళ్లు,చేతులు నరికి అతి గోరంగా హత్య చేసి మూసిలో పడవేసాడు.ఈ విషయమై బిసి ఐక్యవేదిక తరపున, వికారాబాద్ జిల్లా నాయకులతో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరహంతకుడికి ఫాస్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ జరిపి ఉరిశిక్ష పడేంత వరకూ బీసీ ఐక్య వేదిక కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ గా నియమించబడ్డ కూడా పొడతరపు రామరాజు యాదవ్



(ప్రజాదర్బార్/ఉప్పల్) భాగ్యనగర్ గణేశ ఉత్సవ సమితి ఉప్పల్ అసెంబ్లీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్గా పొడతరపు రామరాజు యాదవ్‌లి నియమించబడ్డారు. ఈ సందర్భంగా ఆయనకు మల్కాజ్గిరి పార్లమెంట్ కో కన్వీనర్ రేవెల్లి రాజు అసెంబ్లీ కన్వీనర్ చాలా ప్రభాకర్ తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు. గత కొన్ని ఏళ్లుగా పొడతరపురామరాజు యాదవ్ గణేష్ ఉత్సవ సమితిలో యాక్టివ్ మెంబర్ గా పనిచేస్తున్నారు. మున్ముందు గణేష్ ఉత్సవాలను మరింత ఘనంగా జరుపుకుందామని పొడతరపు రామరాజు యాదవ్ అన్నారు. ఈ పదవికి ఎంపిక చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

## యూరియా సరఫరాలో ఫలిస్తున్న ప్రభుత్వ ప్రయత్నాలు..



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర దుమారం రేపిన యూరియా కొరతకు తెరపడిందని చెప్పవచ్చు. యూరియా సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వ ప్రయత్నాలు ఫలిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే రెండు రోజుల్లో గద్వాల, పెద్దపల్లి, జగిత్యాల, వరంగల్, సనత్ నగర్, జడ్చర్ల, కరీంనగర్, పందిళ్లపల్లి, గజ్వేల్, మిర్యాలగూడ, నాగిరెడ్డిపల్లికి 21,325 మెట్రిక్ టన్నుల యూరియా చేరుకోనున్నట్లు వ్యవయసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా గంగవరం, దామ్ర, కరాయికల్ పోర్టుల నుంచి మరో 29,700 మెట్రిక్ టన్నుల యూరియా రానున్నట్లు పేర్కొన్నారు. పోర్టుల నుంచి ఆదిలాబాద్, జడ్చర్ల, గద్వాల, వరంగల్, మిర్యాలగూడ, పందిళ్లపల్లి, సనత్ నగర్, గజ్వేల్ ప్రాంతాలకు యూరియా చేరుకోనున్నట్లు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పుకొచ్చారు. అక్కడి నుంచి డిమాండ్ పరంగా జిల్లాలకు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల ఒత్తిడి వల్ల కేంద్ర ప్రభుత్వం యూరియాను సరఫరా చేసిందని పేర్కొన్నారు. యూరియా కొరతతో కొంతమంది రాజకీయలు చేశారని మండిపడ్డారు. యూరియాను త్వరలోనే అన్ని జిల్లాలకు సరఫరా చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.

# అమిత్ షా తల నరికి టేబుల్ మీద పెట్టాలి'.. ఎంపీ వ్యాఖ్యలతో పెనుదుమారం- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు.

నదియా::: తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా కేంద్ర హోంమంత్రి అమిత్ షాపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపాయి. శుక్రవారం నదియా జిల్లాలో పశ్చిమ బెంగాల్లోకి అక్రమ వలసదారుల గురించి జర్నలిస్టులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తృణమూల్ ఎంపీ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా మాట్లాడుతూ.. "నాకు అమిత్ షాను ఒకే ఒక ప్రశ్న అడగాలని ఉంది. ఆయన పదేపదే చొరబాటుదారులు.. చొరబాటుదారులు అని అంటున్నారు. మన సరిహద్దులను కాపలా కాస్తున్న ఏజెన్సీ కేంద్ర హోం మంత్రిత్వశాఖ ఆధీనంలో ఉంది. ప్రధానమంత్రి ఆగస్టు 15న ఎర్రకోట నుంచి చొరబాట్లు జరుగుతున్నాయని, వాటివల్ల జనాభాలో మార్పులు వస్తున్నాయని చెప్పారు. ప్రధానమంత్రి ఈ మాటలు చెబుతున్నప్పుడు మొదటి వరుసలో కూర్చున్న హోంమంత్రి చిరునవ్వులు చిందిస్తూ చప్పట్లు కొడుతున్నారు' అని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా వ్యాఖ్యానించారు. మహువా మొయిత్రా ఇంకా మాట్లాడుతూ.. "ఒకవేళ భారతదేశ సరిహద్దులను కాపాడేవారు ఎవరూ లేకుంటే, ఒకవేళ రోజుకు





వందలు, వేలు, లక్షల సంఖ్యలో ఇతర దేశాల ప్రజలు చొరబడుతూ.. మన తల్లులు, సోదరీమణులపై కన్నేసి, మన భూములను లాగేసుకుంటుంటే.. అయితే ముందుగా మీరు అమిత్ షా తల నరికి టేబుల్ మీద పెట్టాలి" అని వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. "ఒకవేళ హోంమంత్రి, హోం మంత్రిత్వ శాఖ భారతదేశ సరిహద్దులను కాపాడలేకపోతే.. ప్రధానమంత్రి స్వయంగా బయట నుంచి వచ్చి ప్రజలు మన తల్లులు, సోదరీమణులపై కన్నేసి, మన భూములను లాగేసుకుంటున్నారని చెబుతుంటే, అది ఎవరి తప్పు? మనదా, మీదా? ఇక్కడ బీఎస్ఎఫ్ ఉంది. మేము కూడా వారిని చూసి భయపడుతూ ఉంటాం. బంగ్లాదేశ్ మన మిత్రదేశం, కానీ మీ వల్ల గత కొన్ని సంవత్సరాలుగా ఈ పరిస్థితి మారిపోయింది" అని ఆమె అన్నారు. టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా వ్యాఖ్యల విషయమై.. ఆమెపై నదియా జిల్లాలోని కృష్ణానగర్ పోలీస్ స్టేషన్లో బీజేపీ ఫిర్యాదు చేసింది. స్థానిక నివాసి సందీప్ మజుందార్ ఈ ఫిర్యాదు చేశారు.

# వరదల్లో చిక్కుకున్నాం సార్ అంటూ బాధితుల ఫోన్.. నోరు మూసుకోమంటూ ఐపీఎస్ అధికారి కాల్ కట్

కామారెడ్డి::: కామారెడ్డి లో వరదలు ముంచెత్తుతున్నాయి. జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాల వల్ల చెరువులు పొంగి పొర్లుతుండగా..నేషనల్ హైవేకి గండి పడింది.పరిస్థితి ప్రమాదకరంగా మారింది. దీంతో అధికారులు రోడ్డుని మూసేశారు . మరోవైపు ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు.. ఇళ్లపైకి ఎక్కి ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకున్నారు. రెస్క్యూ టీమ్ చేరుకోకపోవడంతో.. సహాయం చేయాలని ఎన్డీఆర్ఎఫ్ చీఫ్ ఐపీఎస్ నాగిరెడ్డికి ఫోన్ చేసి రిక్వెస్ట్ చేశారు బాధితులు. కానీ ఫోన్ ఎత్తిన ఐపీఎస్ అధికారి.. 'నోరు మూసుకోండి.. మీకేమైనా పిచ్చా.. షట్ అప్' అంటూ ఫోన్ కట్ చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో వైరల్ అవుతుండగా.. ఒక పబ్లిక్ సర్వెంట్ అయ్యుండి.. ఇంత ఘోరంగా వ్యవహరిస్తారా అని తిట్టిపోస్తున్నారు బాధితులు . ఇంత గౌరవంగా మాట్లాడినా.. అలా పిచ్చా అంటూ మాట్లాడటం సరి కాదని వారు అంటున్నారు.



# రియల్టర్‌ను కిడ్నాప్ చేసిన కేసులో మాజీ ఎమ్మెల్యే, ఐపీఎస్ అధికారి సహా 14 మందికి జీవిత ఖైదు..!

**న్యూఢిల్లీ,** 2018 సంచలనం సృష్టించిన బిట్‌కాయిన్ స్కామ్, కిడ్నాస్ కేసులో గుజరాత్‌లోని అహ్మదాబాద్ సిటీ సెషన్స్ కోర్టులోని ఏసీబీ ప్రత్యేక కోర్టు కీలక తీర్పును వెలువరించింది. బీజేపీ మాజీ ఎమ్మెల్యే నళిన్ కోటడియా, అమ్రేలి మాజీ ఎస్పీ, ఐపీఎస్ అధికారి జగదీశ్ పటేల్ సహా 14 మందికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పును ఇచ్చింది. రాష్ట్ర రాజకీయ, పోలీస్ వ్యవస్థను కుదిపేసిన ఈ కుంభకోణంలో సూరత్ బిల్డర్ శైలేష్ భట్ కిడ్నాప్, 200 బిట్‌కాయిన్‌లను స్వాధీనం చేసుకోవడం, విడుదల చేసేందుకు రూ.32 కోట్ల డిమాండ్ చేశారు. ప్రాసిక్యూషన్ తెలిపిన వివరాల ప్రకారం.. అప్పటి ఎస్పీ జగదీశ్ పటేల్ నేతృత్వంలోని అమ్రేలి పోలీసు అధికారులు.. రాజకీయ ప్రముఖులు, మధ్యవర్తులతో కలిసి గాంధీనగర్ నుంచి బిల్డర్ శైలేష్ భట్‌ను కిడ్నాప్ చేసి ఓ ఫామ్‌హౌస్‌లో బందీగా ఉంచారు. రాష్ట్రం తరఫున కేసును వాదించిన స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అమిత్ పటేల్ మాట్లాడుతూ.. 'ఇది కేవలం స్కామ్ కాదు.. రాజకీయాలు, పోలీసులు.. అవినీతికి సంబంధించిన సంబంధం'గా పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే నళిన్, జగదీశ్ పటేల్‌తోపాటు అరెస్టయిన 15 మందిలో అప్పటి అమ్రేలి ఎల్‌సీబీ పోలీస్ ఇన్‌స్పెక్టర్ అనంత్ పటేల్, సీబీఐ ఇన్‌స్పెక్టర్ సునీల్ నాయర్, న్యాయవాది కేతన్ పటేల్, వ్యాపారవేత్త కిరిత్ పలాడియా ఉన్నారు. జతిన్ పటేల్ అనే ఒక నిందితుడిని మాత్రమే కోర్టు నిర్దోషిగా విడుదల చేయగా.. మిగిలిన వారికి జీవిత ఖైదు విధించింది. ఈ తీర్పు చట్టానికి ఎవరూ అతీతులు కారని నిరూపిస్తోందని.. యూనిఫాంలో ఉన్నవారు, ప్రభుత్వ పదవుల్లో ఉన్నవారు కూడా వ్యవస్థీకృత నేరాల్లో పాల్గొని అధికారాన్ని దుర్వినియోగం చేయలేరని సీనియర్ సీఐడీ క్రైమ్ అధికారి ఒకరు పేర్కొన్నారు.



# లాలాగూడ లోని సెంట్రల్ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జగదీష్ చంద్ర

## టు డి ఎకోఅండ్ ఆక్సిజన్ మేనిఫోల్డ్ రూమ్ సౌకర్యాన్ని ప్రారంభించిన డిజి(ఐ.ఆర్.హెచ్.ఎస్)





(ప్రజాదర్బార్/హైదరాబాద్)భారతీయ రైల్వే బోర్డు, ఇండియన్ రైల్వే హెల్త్ సర్వీసెస్ (ఐ.ఆర్.హెచ్.ఎస్) డైరెక్టర్ జనరల్ డాక్టర్ జగదీశ్ చంద్ర శనివారం (30.08.2025) నాడు సికిందరాబాద్ లోని లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్ నూతన సౌకర్యాలను తనిఖీ చేసి ప్రారంభించారు. దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ నిర్మల రాజారాం, లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ ఐ. శివ నాగ ప్రసాద్, సీనియర్ వైద్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. డాక్టర్ జగదీశ్ చంద్ర అదునాతన 2 డి ఎకో మిషనరీ, ఆక్సిజన్ ప్లాంట్ మేని ఫోల్డ్ రూమ్, పునరుద్ధరించిన ఫిజియోథెరపీ రూమ్ అలాగే డెడికేటెడ్ కార్పొరేషన్ బిల్లింగ్ సెక్షన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇది ప్రస్తుతం సర్వీస్ లో ఉన్న అలాగే పదవీ విరమణ చేసిన ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనం చేకూరుస్తుంది. కొత్త ఓ.పి.డి. బ్లాక్ యొక్క గ్రౌండ్ ఫ్లోర్ లో పునరుద్ధరించబడిన ఫిజియోథెరపీ సెంటర్ ప్రారంభోత్సవం రైల్వే లబ్ధిదారులకు వివిధ వ్యాధులకు సంబంధించిన ఆధునిక, మెరుగైన ఫిజియోథెరపీ సేవలను అందించడంలో సహాయపడుతుంది. డాక్టర్ జగదీశ్ చంద్ర వైద్యులను ఉద్దేశించి మాట్లాడుతూ, సేవలు అందిస్తున్న/పదవీ విరమణ చేసిన ఉద్యోగులు అలాగే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే సౌకర్యాలను అభివృద్ధి చేసినందుకు వైద్య శాఖను ప్రశంసించారు. ఈ అధునాతన రోగనిర్ధారణ సౌకర్యాలు అలాగే సేవలు చాలా ఉపయోగకరంగా, సౌకర్యవంతంగా ఉ ంటాయని ఆయన పేర్కొన్నారు. ప్రాణాలను రక్షించే వైద్య అవసరాన్ని తీర్చే ఆసుపత్రి ప్రాంగణంలో ఆక్సిజన్ ప్లాంటును అభివృద్ధి చేసేందుకు తీసుకున్న చొరవకు వైద్య బృందాన్ని ఆయన అభినందించారు.

# వరంగల్‌లో మండల్ 2 ఉద్యమానికి "సోయి" పుస్తకం దిక్సూచి




హన్మకొండ,(ప్రజాదర్బార్)ఆగస్టు 30: కాకతీయ విశ్వవిద్యాలయంలో బీసీ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ చింతం ప్రవీణ్ కుమార్ రచించిన "సోయి"బీబీసీ ఉద్యమ సాహిత్యం పుస్తకం ఆవిష్కరించబడింది. ఈ సందర్భంగా రచయిత ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, 1990ల నాటి మండల్ ఉ ద్యమం తర్వాత ఇప్పుడు కొనసాగుతున్నది మండల్ 2 అని, బీసీ వర్గాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడంతో పాటు రాజ్యాధికారాన్ని సాధించే దిశగా సాగాలని పిలుపునిచ్చారు. జ్ఞానాన్ని ప్రబోధించే దిశగా ఈ పుస్తకం దోహదపడుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బీసీ టాక్ బాధ్యులైన డాక్టర్ గడ్డం కృష్ణయ్య, డాక్టర్ ఎర్ర బొజ్జు రమేష్, డాక్టర్ బ్రహ్మయ్య, సతీష్ గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సాంబశివరావు, డాక్టర్ నాగయ్య, డాక్టర్ ఉమాశంకర్, డాక్టర్ కృష్ణ సుమంత్, డాక్టర్ మహేందర్, డాక్టర్ శ్రీధర్, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ శ్యామ్ సుందరాచారి, డాక్టర్ గోపి, డాక్టర్ మోహన్, డాక్టర్ మహేందర్, డాక్టర్ వి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ సర్కార్ మరోసారి బీసీలను వంచిస్తోంది: ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్,ఆగస్టు,30:**రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరోసారి బీసీలను వంచిస్తోందని ఎమ్మెల్సీ కవిత ఆరోపించారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తూ చట్ట సవరణ చేస్తున్నామని చెప్పడం అంటే సాంకేతిక అంశాలను అడ్డం పెట్టుకొని బీసీలకు రిజర్వేషన్ల పెంపు ఫలాలు దక్కకుండా చేయడమే అని విమర్శించారు. "మేం రిజర్వేషన్లను పెంచాం.. కోర్టు కొట్టేసింది.." అనే నెపం వెతుక్కునే ప్రయత్నాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నట్టు ప్రతి ఒక్కరికీ అర్థమవుతున్నదని అన్నారు. అసెంబ్లీ, కౌన్సిల్ ఆమోదించిన బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లులు చట్టరూపం దాల్చేలా ప్రధానిపై ఒత్తిడి తేవడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కనీస ప్రయత్నాలు చేయలేదని ఆరోపించారు. ఢిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెళ్లలేదని, కేబినెట్ తీర్మానంపై ఆర్డినెన్స్ ఇచ్చేలా గవర్నర్ ను కలిసి డిమాండ్ చేయలేదని అన్నారు. మండిపడ్డారు. ఇప్పుడు కూడా బీసీ రిజర్వేషన్లు పెంచినట్టు నమ్మించే ప్రయత్నం చేస్తున్నారే తప్ప వాటి ఫలాలు ఆ కులాలకు దక్కాలన్న చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఏమాత్రం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న వంచన రాజకీయాలను బీసీలు అర్థం చేసుకోలేరు అనుకోవడం అవివేకమే అవుతుందన్నారు. స్థానిక ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీకి కర్రుకాల్చి వాత పెట్టి తీరుతారని హెచ్చరించారు.

# గ్రామాల్లో ఎంపిటీసీ,జడ్పీటీసీ ఆశావహుల సందడి

**హైదరాబాద్,ఆగస్టు,30:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఆశావహులు గ్రామాల్లో పోటా పోటీ కార్యక్రమాలతో సందడి చేస్తున్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పదవులను ఆశించిన నేతలంతా ప్రజల్లో పరపతి పెంచుకోవడం కోసం పోటీ పడుతున్నారు. అధికార పార్టీకి చెందిన కాంగ్రెస్ నాయకులు ప్రతి మండలం నుంచి జడ్పిటిసిలుగా నలుగురు పోటికి సిద్దమవుతున్నారు. ప్రతిపక్ష పార్టీ నుంచి ఏ మాత్రం తగ్గకుండా అధికార పార్టీ నాయకులతో పోటీ పడుతున్నారు. వరంగల్ జిల్లాలోని వర్ధన్నపేట, రాయపర్తి , సంగెం , పర్వతగిరి,ఐనవోలు మండలాల్లో అధికార ప్రతిపక్ష పార్టీల నాయకులు రానున్న ఎంపిటిసి, జడ్పిటిసిల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పోటాపోటీగా పరామర్శలు ఆర్థిక సహాయాలు చేస్తూ ఓటర్లతో కలిగోలుపుగా తిరుగుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన దళిత బందుతో పాటు బిసి బంద్ బిఆర్ఎస్ పార్టీ ఓటు బ్యాంకు ను భారీ మొత్తంలో తగ్గించింది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ స్థాయిలో తమకున్న ఓటు బ్యాంకు తగ్గకుండా చూడటానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నప్పటి ఇందిరమ్మ ఇళ్లు గ్రామాల్లో అగ్గిని రాజేశాయి.గ్రామాల్లో అసలైన లబ్దిదారులకు ఇవ్వకుండా అనర్హులైన వారి కేటాయించడంతో గ్రామాల్లో 20 శాతం ఓటు బ్యాంకు తగ్గుతుందని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవ కార్యక్రమాలతో ముందుకు సాగుతూ కార్యకర్తలతో ప్రతి గ్రామంలో పరిచయం ఉన్న నేతలను బరిలో దింపి తమ పంతం నెగ్గించుకునేందుకు బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ బడా లీడర్లు పోటీ పడుతున్నారు. ఈ నేపథ్యంలో నే వర్ధన్నపేట మండలం లో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కొనసాగుతున్న దమ్మన్నపేట గ్రామానికి చెందిన అబ్బిడి. రాజీ రెడ్డి ని బరిలో దింపనున్నట్లు తెలుస్తోంది. ఇదే సామాజిక వర్గానికి చెందిన కట్రియాల మాజీ సర్పంచ్ సంపత్ రెడ్డిని బరిలో దింపి బిఆర్ఎస్ జెండా ఎగురవేయడం కోసం ఎర్రబెల్లి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే రాయపర్తి మండలం మైలారం గ్రామానికి చెందిన ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి కి జడ్పీటీసి టికెట్ ఇస్తారనే ఉహాగానాలు వినిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇదే గ్రామానికి చెందిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డికి బిఆర్ఎస్ పార్టీ నుంచి జడ్పిటిసి అభ్యర్థిగా బరిలో దింపనున్నట్లు తెలుస్తోంది. పర్వతగిరి మండలం లో అధికార పార్టీ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకులు పిన్నింటి అనిల్ రావు కేటాయిస్తే, ఎర్రబెల్లి బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ వైస్ ఎంపీపీ